Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 122 | Sunday 13.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 122 | ఆదివారం 13. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు...

# సత్తా చాటాయి

నేడు ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత - సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబరంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం

మిగతా 2 లో




## తాము చేపడుతున్న కార్యక్రమాలు చూసి...

# ఓర్వలేకపోతున్నారు

అదంతా తప్పుడు ప్రచారం: బీఆర్ నాయుడు

పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయంటూ భూమన ఆరోపణలు

ఖండించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: టీటీడీ ఆధ్వర్యం లోని ఎస్వీ గోశాలలో ఆవులు పెద్ద సంఖ్యలో మృతి చెందాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. భూమన చెబుతున్న దాంట్లో నిజం లేదని స్పష్టం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు, కల్పిత ఆరోపణలు చేయడం అత్యంత విషాదకరం అని పేర్కొన్నారు. టీటీడీ ట్రస్ట్ ఎంతో

మిగతా 2 లో

## స్వామివారి ప్రతిష్టను...

# వైసీపీ దిగజార్చింది

మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. సాక్షి ఛానెల్, పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు. అందులో భాగంగానే టీటీడీ ప్రతిష్టను దిగజార్చేందుకు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమంత అనుసరిస్తూ నాస్థికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టీటీడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని

మిగతా 2 లో

## ఖచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు...

# కమిషనర్లు చేయాలి

మంత్రి నారాయణ కీలక ప్రకటన



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో శనివారం మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారా...రు.

మిగతా 2 లో

## తెలంగాణలో కేసీఆర్ పేరును చెరివేయడం....

# రేవంత్‌తరం కాదు

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి



షాబాద్/మొయినాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: తెలంగాణలో కేసీఆర్ పేరును చేరివేయడం రేవంత్‌రెడ్డి తరం కాదని.. సూర్యచంద్రులు ఉన్నంతకాలం, తెలంగాణ పదం వినిపిస్తున్నంతకాలం కేసీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని మాజీ మంత్రి,

మిగతా 2 లో

## కాంగ్రెస్ నేతలు బీజేపీపై ...

# దుష్ప్రచారం చేస్తున్నారు

పురందేశ్వరి షాకింగ్ కామెంట్స్

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగంలో ఎక్కువసార్లు సవరణలు జరిగాయని చెప్పారు. ముస్లింల ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. బీజేపీ రాజ్యాంగంలో 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్నారని చెప్పారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో

మిగతా 2 లో





## ఫిల్మ్‌క్లబ్‌ను ప్రక్షాళన చేయాల్సిన...

# అవసరం ఉంది

వైజాగ్ ఫిల్మ్‌క్లబ్‌పై గంటా శ్రీనివాసరావు షాకింగ్ కామెంట్స్

విశాఖపట్నం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైజాగ్ ఫిల్మ్‌క్లబ్ కోసం కొన్ని రోజులుగా వ్యతిరేక వార్తలు వినిపిస్తున్నాయని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం విశాఖపట్నం తిమ్మాపురం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌ను గంటా శ్రీనివాసరావు, నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. 2015లో విశాఖపట్నంలో ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఫిలిం ఇండస్ట్రీ వైజాగ్ వచ్చే విధంగా అప్పట్లో చర్యలు తీసుకున్నామని గంటా శ్రీనివాసరావు తెలిపారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఫిల్మ్‌క్లబ్ ఏర్పాటు మోటో మారిపోయి, పొలిటికల్ క్లబ్ కింద మార్చారని గంటా

మిగతా 2 లో

## వైభవంగా ఒంటిమిట్ట...

# కోదండరాముని రథోత్సవం

తిరుపతి : ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఈ

మిగతా 2 లో



# సంపాదకీయం

## ఎట్టకేలకు భారత్ కు రాణా... మోడీ దౌత్య ఫలితం

ముంబయి దాడుల నిందితుడు తహవ్వుర్‌రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది.ముంబయి దాడులకు బాధ్యుడైన తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించిందని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తెలిపింది.అప్పగింత ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు రాణా.. అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారని ఎన్ఐఏ తెలిపింది. తేదీ 26 నవంబర్ 2008, ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన రోజు ఇదే. ఈ దాడి జరిగి దాదాపు 17 సంవత్సరాలు అయ్యింది. కానీ ఈ కుట్రలో నిందితులైన చాలా మందికి ఇంకా శిక్ష పడలేదు. ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుండి భారతదేశానికి తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ ఉగ్రవాద దాడిని ఎలా చేశారు..? ఏ కుట్ర పన్నారో త్వరలో బయటపడనుంది. కుట్ర వెనుక దాగి ఉన్న అన్ని రహస్యాలు బయటపడతాయి.ముంబై దాడుల ప్రధాన నిందితుడు తహవూర్ రాణాను ఎన్ఐఏ అధికారులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి ఎన్ఐఏ అతని 18 రోజుల కస్టడీకి తీసుకుంది. నిందితుడు తహవూర్ రాణా అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరుడు. రాణాను ఉరితీయాలనే డిమాండ్ ఉంది. అయితే భారతదేశంలో రాణా తరుపున కేసును వాదించడానికి, అతనిని ఉరి నుండి కాపాడటానికి, న్యాయవాది పియూష్ సచ్‌దేవా వకల్తా పుచ్చుకున్నాడు. రాణాకు చట్టపరంగా ఉన్న దారులన్నీ మూసుకుపోవడంతో ఆయన అప్పగింత సాధ్యపడిందని తెలిపింది.తహవ్వూర్ రాణా 2013లో ఆయన స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో కలిసి ముంబై దాడులకు పాల్పడినందుకు, డెన్మార్క్‌లో దాడికి ప్రణాళిక వేసినందుకు అమెరికాలో ఆయన దోషిగా తేలారు.ఈ కేసుల్లో, తహవ్వూర్ హుస్సేన్ రాణాకు అమెరికా కోర్టు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది.భారీగా ఆయుధాలు ధరించి శిక్షణ పొందిన పది మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న ముంబయిలోని అనేక ప్రదేశాలు, ప్రసిద్ధ భవనాలపై దాడులు చేశారు. ఈ దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. 160 మందికి పైగా మరణించారు.ముంబయి నగరం 2008 నవంబర్ 26వ తేదీ రాత్రి, అకస్మాత్తుగా తుపాకీ కాల్పుల శబ్దంతో దద్దరిల్లింది. దాడి చేసిన వ్యక్తులు ముంబయిలోని రెండు ఫైవ్ స్టార్ హోటళ్ళు, ఒక ఆసుపత్రి, రైల్వే స్టేషన్లు, ఒక యూదు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.మొదట్లో ఇంత పెద్ద దాడి జరిగుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ క్రమంగా దాడి తీవ్రత అర్థమయింది.నవంబర్ 26వతేదీ రాత్రి, ఉగ్రవాద నిరోధక దళం చీఫ్ హేమంత్ కర్కరే సహా ముంబయి పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు.లియోపోల్డ్ కేఫ్, ఛత్రపతి శివాజీ టెర్మినల్ వద్ద ప్రారంభమైన ఈ మారణకాండ తాజ్ మహల్ హోటల్ వద్ద ముగిసేలోపు దీనిని ఆపేందుకు భద్రతా సిబ్బందికి 60గంటల సమయం పట్టింది. 160మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.దాడిచేయడానికి వచ్చినవారు రెండు గ్రూపులుగా విడిపోయినట్టు ముంబయి పోలీసులు, దర్యాప్తు అధికారులు చెప్పారు.వీరిలో ఇద్దరు వ్యక్తులు లియోపోల్డ్ కేఫ్‌లోకి చేరుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.ఈ కేఫ్‌కి ఎక్కువగా విదేశీయులు వస్తుంటారు.అక్కడ ఉన్న ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే వారు విచక్షణారహితంగా తూటాలు పేల్చి అక్కడి నుంచి పారిపోయారు.అధికారిక గణాంకాల ప్రకారం, లియోపోల్డ్ కేఫ్‌లో జరిగిన కాల్పుల్లో 10 మంది మరణించారు.దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో.. ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ కూడా ఒకటి .ఆ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు.దుండగులు ఒక్కసారిగా విచక్షణారహితంగా తూటాలు పేల్చారు.ఈ కాల్పుల్లో అజ్మల్ అమీర్ కసబ్, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారని దర్యాప్తు అధికారులు తెలిపారు.తరువాత అజ్మల్ అమీర్ కసబ్ పట్టుబడ్డారు కానీ ఇస్మాయిల్ ఖాన్ చనిపోయారు.ఈ కాల్పుల్లో 58 మంది మరణించారు.పెద్దమొత్తంలో మందుగుండు సామగ్రితో దుండగులు ఈ హోటల్‌లోకి ప్రవేశించారు.ఆ సమయంలో అక్కడ 350 మందికి పైగా ఉన్నారని భావిస్తున్నారు.వారిలో చాలా మందిని దుండగులు బందీలుగా చేసుకున్నారు.దాడి చేసిన ఇద్దరు దుండగులను జాతీయ భద్రతా దళ సిబ్బంది హతమార్చారు.తాజ్ మహల్ హోటల్‌లో చెలరేగిన అగ్నిప్రమాదం ప్రజల గుండెల్లో అలానే ఉంది.కాల్పులు, పేలుళ్ల మధ్య, తాజ్ మహల్ హోటల్ కాలిపోవడాన్ని వారింకా మరచిపోలేరు.ఈ భవనం 105 సంవత్సరాల పురాతనమైనది. గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో ఉన్న ఈ హోటల్‌కి ఎక్కువగా విదేశీ పర్యటకులు వస్తుంటారు. ఇక్కడి నుంచి సముద్ర తీరం కూడా కనిపిస్తుంది.హోటల్‌పై దాడి జరిగినప్పుడు, భోజన సమయం కావడంతో అక్కడ చాలా మంది గుమిగూడి ఉన్నారు. అప్పుడు దుండగులు అకస్మాత్తుగా కాల్పులు మొదలుపెట్టారు.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, తాజ్ మహల్ హోటల్‌లో 31 మంది మరణించారు.దాడి చేసిన నలుగురు వ్యక్తులు భద్రతా సిబ్బంది చేతిలో చనిపోయారు.కామా హాస్పిటల్ అనేది ఓ చారిటీ ఆసుపత్రి, దీనిని 1880లో ఒక సంపన్న వ్యాపారవేత్త నిర్మించారు.ముంబయి పోలీసుల కథనం ప్రకారం, నలుగురు దుండగులు ఒక పోలీసు వ్యాన్‌ను హైజాక్ చేసి, ఆపై ఆపకుండా కాల్పులు జరిపారు.ఈ క్రమంలో వారు ఆసుపత్రిలోపలికి కూడా ప్రవేశించారు.ఆసుపత్రి బయట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాద నిరోధక దళం అధిపతి హేమంత్ కర్కరే, ముంబయి పోలీసులకు చెందిన అశోక్ కామ్టే, విజయ్ సలాస్కర్ మరణించారు.దుండగులు నారిమన్ హౌస్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నారు.దీనిని చాబాద్ లుబావిచ్ సెంటర్ అని కూడా పిలుస్తారు.నారిమన్ హౌస్‌లో కూడా అనేక మందిని బందీలుగా చేసుకున్నారు దుండగులు.ఈ భవనం యూదులకు సహాయం చేయడానికి నిర్మించిన కేంద్రం, ఇక్కడ యూదు పర్యటకులు కూడా తరచుగా బస చేసేవారు.ఈ కేంద్రంలో యూదు గ్రంథాల లైబ్రరీ, ప్రార్థనా స్థలం కూడా ఉన్నాయి.దుండగుల ఆట కట్టించేందుకు ఎన్ఎస్‌జీ కమాండోలు ఈ భవనం పక్కనున్న భవనంపైకి హెలికాప్టర్ నుంచి దిగారు. ఎస్ఎస్‌జీ కాల్పుల్లో దుండగులు మరణించారు. అయితే దుండుగుల అదుపులోని బందీలు కూడా చనిపోయారు. ఆ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు వ్యక్తులు, ఇద్దరు దుండగులు మరణించారు.చాబాద్ హౌస్‌పై జరిగిన దాడిలో, దానిని నడిపిన గాబ్రియల్, ఆయన భార్య రివ్కా కూడా మరణించారు. వారి రెండేళ్ల కుమారుడు మోషేను రక్షించారు. ఈ దాడిలో ఆరుగురు యూదులు మరణించారు.

# తెలంగాణలో కేసీఆర్ పేరును చేరివేయడం....

మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డిజిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని స్టార్ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితారెడ్డి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఈ నెల 27వ తేదిన వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు. పార్టీ అధినేత కేసీఆర్ 24 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పార్టీ ఇప్పుడు 25 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అందరిని బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కేసీఆర్ అభిమానులందరితో కలిసి కార్యక్రమాన్ని చేసుకోవాలని కేసీఆర్ నిర్ణయించుకున్న సందర్భంలో అందరికి ఒక దశ, దిశా నిర్దేశాన్ని ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ ఏం చేశారని కొందరూ మూరు?లు మాట్లాడుతుంటారని, కానీ తెలంగాణ రావడానికి 14 సంవత్సరాలు ఏ విధంగా కష్టపడ్డారనే దానికి కేసీఆర్‌తో పాటు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆ కష్టం తెలుసునన్నారు. అ సమయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కసిగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించిన్నట్లు చెప్పారు. ఇప్పుడు మాట్లాడుతున్న వారందరికి కేసీఆర్ ఏం చేశారు.. 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమం ఏట్ల నడిపించారు.. పదేళ్లు పాలన ఏట్ల చేశారని ఖచ్చితంగా ఇదంతా బేరీజు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేసీఆర్ ఏం చేసిండు.. రేవంత్‌రెడ్డి ఏం చేస్తుండో ప్రజలకు క్లియర్ కట్టుగా అర్థమైపోయిందన్నారు. పది సంవత్సరాలు కేసీఆర్ పాలన చూసినాం.. ఏడాదిన్న రేవంత్‌రెడ్డి పాలన చూస్తున్నాం.. సంవత్సరం నుండి ఎవరిని కదిలించినా కేసీఆర్‌ను ఓడగొట్టుకుని తప్పు చేశామని, ఏ గ్రామానికి వెళ్లి ఎవరిని అడిగినా ఇదే మాట చెబుతున్నారని తెలిపారు. ప్రతి పనిలో కేసీఆర్ కనిపిస్తున్నాడని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయడం లేదని, రెండు విడతలు రేవంత్‌రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టాడని, కేసీఆర్ ఉంటే అదునుకు డబ్బులు వేసేవాడని ప్రతి రైతు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రొద్దున లేవగానే తాగేందుకు గ్లాస్‌లో నీళ్ల పట్టుకోగానే మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చిన కేసీఆర్ కనిపిస్తాడని తెలిపారు. ఊర్లలో కనిపించే చెట్లను చూస్తే కేసీఆర్ తీసుకువచ్చిన హరితహారం గుర్తుకు వస్తుందన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసిన కేసీఆర్ చేసిన పనులే కనిపిస్తుయని చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రొద్దున లేసి ఏం మాట్లాడుతున్నాడంటే కేసీఆర్ నిషాను చెరిపివేస్తామని అంటున్నాడని, అది ఆయనకు సాధ్యం కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం, తెలంగాణ పదం వినిపిస్తున్నంతకాలం కేసీఆర్‌ను ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు. 27వ తేదీన వరంగల్ బీఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. మనం ఇంట్లో పండుగ చేస్తే ఏట్లగయితే అందరిని మనవాళ్లని పిలుచుకుంటామో, అదే మాదిరిగా ఈ కార్యక్రమానికి కూడా ఊర్ల ప్రతి ఒక్కరికి పిలవాలని సూచించారు. సీనియర్లు, యువత, కేసీఆర్ అభిమానులను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మీటింగ్‌కు తరలివెళ్లే సమయంలో పండుగ వాతావరణంలో తరలివెళ్లాలన్నారు. వాహానాల్లో ఎక్కేటప్పుడు పండుగ వాతావారణంలో బ్యాండు మేళాలతో ర్యాలీగా వెళ్లి వాహానాల్లో ఎక్కాలన్నారు. ప్రతి బస్సుకు ఆయా గ్రామాలకు సంబంధించిన పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకుని, దానిపై బస్సు డ్రైవర్ ఫోన్ నంబర్ వేయించాలన్నారు. సుమారు 10లక్షలకు పైగా జనాలు వరంగల్ సభకు రానున్నారని, 1200 ఎకరాల్లో సభ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఉదయం ప్రతి గ్రామం నుండి పార్టీ జెండావిష్కరణ చేయాలని, ప్రేమతో, అభిమానంలో జెండాలు ఆవిష్కరించాలని సూచించారు. కార్యకర్తలకు సంబంధించి ప్రతి బస్సుల్లో తాగునీరు, భోజనం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి 100 బస్సులు, 300 కార్లలో కార్యకర్తలు తరలిరావాలని, అంతకు ఎక్కువ సంఖ్యలోనే జనాలు వచ్చేటట్లు చూడాలన్నారు. ఎక్కడ పోయిన కూడా చేవెళ్లకు ఒక ప్రాధాన్యత ఉంటుందని, అందుకు అనుగుణంగా బీఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఆయా మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని, సీనియర్లు అందరూ ఒకచోట కూర్చుని వాల్‌పోస్టర్‌లు విడుదల చేయాలన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో గోడలపై వాల్‌రైటింగ్‌కు రాయించాలన్నారు. సోషల్ మీడియా వాళ్లు కూడా బాగా యాక్టివ్‌గా పనిచేయాలన్నారు.

# ఫిల్మ్‌క్లబ్‌ను ప్రక్షాళన చేయాల్సిన...

శ్రీనివాసరావు అన్నారు. మంచి ఉద్దేశ్యంతో ప్రారంభించిన వైజాగ్ ఫిల్మ్‌క్లబ్ దారి తప్పిందని చెప్పారు. లైఫ్ మెంబర్ షిప్ క్లబ్‌లో ఉండవని అన్నారు. ఈ వింత పోకడ వైజాగ్ కల్చరల్ క్లబ్‌లో తీసుకొచ్చారని.. పాత కమిటీ రాజీనామా చేసిందని తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. 1500 మంది సభ్యులు ఫిల్మ్‌క్లబ్‌లో ఉన్నారని గంటా శ్రీనివాసరావు గుర్తుచేశారు. ఫిల్మ్‌క్లబ్‌ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని గంటా శ్రీనివాసరావు అన్నారు. ఫిల్మ్‌క్లబ్‌కు భూకేటాయింపు చేసి భవనాన్ని కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందరూ వైజాగ్‌కు ఫిలిం పరిశ్రమ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. బెస్ట్ మోడల్ క్లబ్‌గా వైజాగ్ ఫిల్మ్‌క్లబ్‌ను తీర్చిద్దిద్దుతామని తెలిపారు. సినిమాలకు విశాఖపట్నం ఒక సెంటిమెంట్ ప్రాంతమని అన్నారు. సినిమా పెద్దలు విశాఖ రావడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వైజాగ్‌ను ఫిల్మ్‌హబ్‌గా తయారుచేయాలని ఆలోచన చేస్తున్నామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేతలు బీజేపీపై ...

శనివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సోమువీర్రాజు, దయాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం అంబేద్కర్ లక్ష్యమని చెప్పారు. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పని చేస్తోందని అన్నారు. 2014లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనేనని ఉద్ఘాటించారు. ఆయనను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసునని చెప్పారు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటులో అంబేద్కర్ చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డీకే శివకుమార్ చెప్పడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న తాను ప్రధానిగా అయ్యానని మోదీ చెప్పారని గుర్తుచేశారు. ఈ అంశాలను ప్రజలకు వివరించేందుకు తమ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషయ పరిజ్ఞానం పెంచుకుని ప్రజలకు వివరించాలని దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# 10 లక్షలు... గులాబీ ప్లాన్




వరంగల్, : ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10లక్షలు. అంతకు మించి అయినా పర్వాలేదు గాని లెక్క మాత్రం తక్కువ కాకూడదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు ఫిక్స్ చేసిన టార్గెట్ ఇది. ఈ నెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు 10 లక్షల జన సమీకరణ చేయాలని గులాబీ బాస్ ఆదేశించారంట. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వరంగల్ కు 10 లక్షల మంది జనాన్ని తరలించగలమా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట గులాబీ పార్టీ నేతలు.గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాలకు సిద్దమవుతోంది. పార్టీ 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది.. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో జిల్లాల వారిగా నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో లీడర్లకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ 10 లక్షల మందితో రజతోత్సవ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఆర్డర్ పాస్ చేశారంట.అధికారంలో లేకపోయినా భారీ జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభను నిర్వహించి పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని చెప్పారంట కేసీఆర్. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జిల్లా పర్యటనలు చేసి మరీ ఓరుగల్లు సభకు సన్నాహాలు చేస్తున్నారు.. మరోవైపు హరీష్ రావు, కవిత సైతం సైతం రంగంలోకి దిగారు.ఇంతవరకు బాగానే ఉన్నా.. వరంగల్ సభకు జన సమీకరణపైనే పార్టీ వర్గాల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయట. ఒక్కో నియోజకవర్గం నుంచి 10వేల మంది జనాన్ని తరలించేలా ప్లాన్ చేస్తున్నారట. అయితే కనీసం 3వేల నుంచి 5వేల మందిని తరలించడం కూడా కష్టమేననే టాక్ వినిపిస్తోందట. అలా ఒక్కో నియోజకవర్గం నుంచి 5వేల మందిని తరలించినా 100 నియోజకవర్గాలకు 5 లక్షల మందే అవుతారు. కానీ కేసీఆర్ టార్గెట్ ఫిక్స్ చేసింది 10 లక్షల జనసమీకరణ కోసం.మరి అంత మందిని వరంగల్ సభకు ఎలా తరలించాలనేది అర్థంకాక తలలు పట్టుకుంటున్నారంట గులాబీ పార్టీ నేతలు. అందులోనూ మెజార్టీ ఎమ్మెల్యేలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నారని..హైదరాబాద్ నుంచి జనాన్ని తరలించడం సాధ్యం కాదని సిటీ ఎమ్మెల్యేలు ఇంటర్నల్ గా చెబుతున్నారట. అసలే సమ్మర్ సీజన్ కావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం జనాన్ని తరలించడం అంత ఈజీ కాదని అంటున్నారంట. ఐతే ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారో ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుని,..వచ్చే వాళ్లు చేజారిపోకుండా సభకు తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట గులాబీ లీడర్లు.10 లక్షల మందితో వరంగల్ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని టార్గెట్ ఫిక్స్ చేసిన కేసీఆర్.. జనసమీకరణ బట్టే నియోజకవర్గాల్లో నాయకుల సత్తా ఏంటో తెలుస్తుందని చెప్తున్నారంట. రాబోయే రోజుల్లో పార్టీ పదవులు, ఎన్నికల్లో టిక్కెట్లు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల వంటి వాటిని పరిగణలోకి తీసుకుంటామని పరోక్షంగా స్పష్టం చేస్తున్నారని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలించి తమ సత్తా చాటుకోవాలని నేతలు ప్రయత్నిస్తున్నారంట. మరి గులాబీ బాస్ కేసీఆర్ ఇచ్చిన టార్గెట్ ను పార్టీ నేతలు రీచ్ అవుతారా లేదా అన్నది తెలియాలంటే ఈనెల 27 వరకు ఆగాల్సిందే.

**నిర్ణయం చెప్పండి**

వరంగల్ జిల్లా హనుమకొండలో బీఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన రజతోత్సవ సభపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిపి కోర్టు.. ప్రతివాదులకు కీలక ఆదేశాలు ఇచ్చింది.ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయించింది. భారీ ఎత్తున సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు సభ నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని వరంగల్ పోలీసులను బీఆర్ఎస్ ఆశ్రయించింది. అయితే, అందుకు పోలీసుల నుంచి అనుమతి రాకపోవటంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈ ఇవాళ కోర్టులో విచారణ జరిగింది. సభకోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్ ను అనుమతించక పోవటం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటం వల్లనే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈనెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కోర్టు ఈనెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## తాము చేపడుతున్న కార్యక్రమాలు చూసి...

అంకితభావంతో పుణ్య కార్యక్రమాలు చేపడుతుంటే, కంటగింపుతో ఈ తరహా చర్యలకు దిగడం బాధాకరమని బీఆర్ నాయుడు తెలిపారు. గోమాతకు హిందూ ధర్మంలో ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదని, వేద కాలం నుంచే గోమాతను దేవతలతో సమానంగా పూజిస్తూ వస్తున్నామని వివరించారు. ఒక్క గోవు చనిపోయినా దాని మృతిని సాధారణ ఘటనగా భావించలేమని... కానీ అనారోగ్యాలు, వృద్ధాప్యం, ప్రమాదాల వంటి కారణాలతో గోవులు మృతి చెందితే వాటిని రాజకీయంగా అబద్ధపు ప్రచారానికి వాడుకోవడం అత్యంత అధర్మం అని విమర్శించారు. ఇతర ప్రాంతాల్లో చనిపోయిన గోవుల ఫొటోలను టీటీడీ గోశాలకు చెందినవిగా చిత్రీకరించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించేందుకు ఇలాంటి కుట్రలకు పాల్పడడం బాధాకరమని, ఇలాంటి వదంతులను ప్రజలు గుర్తించాలని, మోసపోవద్దని సూచించారు. గోసేవ అంటేనే గోదేవి సేవ... ఇంతటి పవిత్రమైన సేవపై రాజకీయ లబ్ధి కోసం బురద చల్లే ప్రయత్నాలను భక్తులందరూ తిరస్కరించాలని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు

## వైభవంగా ఒంటిమిట్ట...



కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. కాగా నిన్న రాత్ని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణం తరువాత గజవాహనంపై సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. సీతారాములు మాత్రమే కలిసి విహరించే ఈ వాహనానికి ఎంతో విశిష్టత ఉంది. వాహన సేవలో టీటీడీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు...



పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## స్వామివారి ప్రతిష్టను...




భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్‌గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు కొల్లు రవీంద్ర. తిరుమల ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చే కుట్రలు సైతం చేసి స్వామివారి ప్రతిష్టను దిగజార్చాలని కుతంత్రాలు పన్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు మరోసారి గోవుల మృతి పేరుతో నాటకం ఆడుతున్నారని ఆగ్రహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఓ మతానికి అంటగట్టి రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ చూసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముస్లింలను సైతం రెచ్చగొట్టాలని చూశారని ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైకరి చూపి ముస్లింలను వైసీపీ మోసం చేయాలని చూసిందని మంత్రి కొల్లు దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న వైసీపీ నేతలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి, సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు...

ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

**దేవినేని ఉమా కుమారుడి నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు... :** టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా కుమారుడు నిహార్, నర్మద నిశ్చితార్థ వేడుక ఇవాళ విజయవాడలో ఘనంగా జరిగింది. నగరంలోని ఏ-కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ శుభకార్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. కాబోయే దంపతులకు ఆయన పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు టీడీపీ నేతలు భారీగా తరలివచ్చారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ......

# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కుప్పం ఆణిముత్యాలు వహ








కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11: కుప్పం ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో పలువురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తాచాటారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 గాను 497, 495,494, మార్కులు సాధించి ప్రభుత్వ వృత్తివిద్యాకళాశాల ప్రతిష్టను నిలబెట్టారు. శనివారం రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కుప్పం పట్టణంలోని ప్రభుత్వ వృత్తి విద్యార్థుల కళాశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ కళాశాలకు దీటుగా తమ సత్తాను చాటారు.మొదటి సంవత్స రం ఇంటర్ లో ఓఏ( ఒకేషనల్) గ్రూపుకు చెందిన అనూష 500 మార్కులకు 497 మార్కులు సాధించగా,అభినయశ్రీ 500కు/495, భవ్య శ్రీ 500 కు 494 మార్కులు సాధించి మార్కులతో రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభా పాటవాలు చాటారు.ఇక రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను వి సుస్మిత 976 మార్కులు సాధించగా లలిత రాణి 972,పూజ 970,తబస్సుం 969, సుస్మిత 968,మార్కులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయదుందుభి మోగించా రు. సాధించారు.వెనుకబడిన ప్రాంతమైన కుప్పం నుండి కార్పొరేట్ కళాశాలలను తలన్నేవిధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీపడి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించ డం, ఎంతో గర్వకారణమని జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా మీడియాకు తెలిపారు. ఇంతటి ఘన విజయం ఇంటర్లో సాధించిన విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిశ్వరన్,సీనియర్,ఓఏ గ్రూప్ అధ్యాపకులు జగదీష్ బాబు విద్యార్థులు సన్మానించి అభినందించారు.అదేవిధంగా ప్రభుత్వ వృత్తి విద్యా



కళాశాల మొదటి సంవత్సరంలో 62 శాతం మరియు రెండవ సంవత్సరం లో 74% విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని జగదీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, బిసి హాస్టల్ వార్డెన్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో .....

# వికాస్ విద్యార్థుల విజృంభన



బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్12: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిక మండలంలోని వికాస్ జూనియర్ కళాశాల లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 2025 ఏప్రిల్ 12వ తేదీన విడుదలైన ఇంట ర్మీడియట్ ఫలితాలలో ఉత్తమమైన ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయులు బోధన, సూచనలతో విద్యార్థులు కృషి, పట్టుదల చదివి మంచి ఫలితాలు సాధించడం జరిగింది. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం నందు పోలూరు రాఖి 1000 మార్కులకు గాను 970 మార్కులు అలాగే పి మహేంద్ర 889 మార్కులు, పి మదన్ 865 మార్కులు, ఎం రేవంత్ 861 మార్కు లు ఉత్తమ ప్రతిభను కనబరిచి 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 100% ఉత్తీర్ణతను సాధించారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలు రావడా నికి కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థిని విద్యార్థులను వికాస్ విద్యాసం స్థల చైర్మన్ శ్రీ పల్లమాల సుధాకర్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యు మనోహర్ అధ్యాపకులు వి రాము ఆర్ చంద్రశేఖర్ నాగూర్ బాబు పివి రమణయ్య పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో.....

# ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12: చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం మారేపల్లి గ్రామంలో కావలి మహేష్ కుమార్తె కావలి విద్యా మహేశ్వరి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్లో 1000కి 973 మార్కులు సాధించి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని స్థానిక సర్పంచ్ అంబురాసి అశోక్ అభినందించడం జరిగినది.

## వరి పంటలపై బీభత్సం సృష్టిస్తున్న.....

# ఒంటరి ఏనుగు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: ఏనుగుమ్మ ఏనుగు... మా ఊరికి వచ్చిన ఒంటరి ఏనుగు.. మల్లు తొక్కేస్తున్న ఏనుగు.. ఏమి చేయాలి నాయనా అంటూ రైతుల కన్నీళ్లు.. ఇది పులిచెర్ల మండలం లో ఒంటరి ఏనుగుతో పంటలు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న రైతుల ఆవేదన... మండలంలో ఒంటరి ఏనుగు పాళెం పంచా యితీ తుడుము వారి పల్లికి చెందిన చిన్నబ్బ.కౌలుకు సాగు చేస్తున్న వరి పంటను ఒంటరి ఏనుగు ధ్వంసం చేయడం తో కన్నీళ్ల పర్వతం అవుతున్నారు. మండలంలో వరుసుగా పంటలు నాశనం చేస్తు న్న ఏనుగు నుంచి పంటలను దక్షించేందు కు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవటం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ ఫలితాలలో వికాస్ విద్యార్థుల విజయ కేతనం




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: 2024-2025 ఇంటర్మీడియట్ ఫలితాల లో కుప్పంలోని వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని కళాశాల చెర్మన్ డా"ఎం.మంజునాథ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రారంభించి నప్పటి నుండి రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ఫలితాల ను సాధిస్తున్న వికాస్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం ఫలితాల్లో సైతం అత్యు త్తమ ఫలితాలను సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో కుప్పం నియో జకవర్గంలో ప్రథమ స్థానాన్ని ఎం. అర్షియా 983/1000,కె.సుమిత్ర 971/1000, డి. వరలక్ష్మి 920/1000 మార్కులు సాధించా రు.అదేవిదంగా ఎంపీసీలో కె.బి. మేఘన ప్రియ 981/1000, ఎం.చిత్ర 961/1000, కె.ఎస్.తేజష్ 945/1000, ఎస్.వి.నివేదిత 933/1000, ఎం.ఎన్.హర్షిత 931/1000, వి.లావణ్య 914/1000,ఇ. పునీత్ కుమార్ 912/1000, ఎస్. కోకిల 908/1000, ఎస్. ప్రియ 906/1000,సిఇసి విభాగంలో సి. నాగవేణి 934/1000,ఆర్.అరుణ్ 914/ 1000జూనియర్ బైపీసీ విభాగంలో కుప్పం నియోజకవర్గంలో సిఇసి విభాగంలోప్రథమ స్థానాన్ని జె.యం.జ్యోతిక 468/500 మార్కులు సాధించారు, ఎంపీసీ లో ఎస్. గాయత్రి 435/470,ఎస్.ముకుంద 431/ 470, బి. శిరీష 429/470, ఆర్. పూజిత 418/470, కె. వేణుగోపాల్ 414/470 మార్కులు బైపిసి విభాగంలో వి.నదియ 420/440 సాధించారు. వెనకబడిన విద్యార్థులను సైతం ప్రతిభవంతులుగా తీర్చిడిద్దడానికి అనునిత్యం కృషిచేస్తున్న అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వై.రాజశేఖర్ అభినందించారు.

## సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో...


# కొత్త హ్యాండ్ బోర్ ప్రారంభించారు



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో కొత్త హ్యాండ్ బోర్ బిగించడం జరిగినది కరెంటు లేనప్పుడు ఈ బోరు ప్రజలకు ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలకు తెలియజేసినారు.

## ఆంజనేయ స్వామి కి .....

# జయంతి పౌర్ణమి వేడుకలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ ఆంజ నేయ స్వామి ఆలయంలో పౌర్ణమి శని వారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.. హనుమాన్ జయంతి ఏడా దికి రెండు సందర్భాల్లో జరుపుకుంటారు చైత్ర శుద్ధ పౌర్ణమి.. హనుమంతుడు లంకలో సీతమ్మ అమ్మవారిని కనుగొని ఆ నగరాన్ని దహనం చేసిన రోజు. ఆ ఘట్టా నికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ తిథిని హనుమాన్ విజయోత్సవం లేదా జయంతి గా జరుపుకుంటారు ఇక పరాశర సంహిత ప్రకారం వైశాఖమాసం బహుళపక్ష దశమి రోజున స్వామి వారు జన్మించారు. ఈ తిథి ని జయంతిగా జరుగుతారు. ప్రతి సంవత్స రం రెండుసార్లు జయంతి జరపడం వలన ప్రతి సంవత్సరం రెండుసార్లు హనుమాన్ జయంతిని భక్తులు జరుపుకుంటారు. జై హనుమాన్.. జై హనుమాన్

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి....

# చలివేంద్రం ఏర్పాటు చేసిన టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు






శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: శ్రీకాళహస్తి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మార్గంలో వెళ్లే వారికి చల్లని మంచినీటిని అందించాలన్న ఉద్దేశం తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్యం గా నేడు వేసవి తాపం ఎక్కువగా ఉండడం తో పక్షులు కూడా నీటి కోసం అల్లాడుతు న్నాయని వాటి దాహార్తిని తీర్చేందుకు కూడా చర్యలు చేపట్టామన్నారు. పక్షుల దాహార్తిని తీర్చేందుకు పోలీస్ స్టేషన్ పైన ఇతర ప్రాంతాల్లో మూకల ద్వారా పక్షులకు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు. వేసవికాలం పూర్తి అయ్యేవరకు చలివేంద్ర ఉంటుందని సిఐ పేర్కొన్నారు . అనంతరం ఈ మార్గంలో వెళ్లే మహిళలు చిన్నారులకు ఆటో డ్రైవర్లకు చల్లని నీటితో పాటు మజ్జిగను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ షణ్ముగం ,టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో .....

# రాయలసీమ కాలేజ్ విజయ డంకా

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: శ్రీకాళహస్తి నియోజకవర్గం 2024-25 సంవత్సరం మార్చిలో జరిగిన ఇంటర్మీడి యట్ ఎగ్జామ్స్ ఫలితాల్లో రాయలసీమ కాలేజ్ విద్యార్థులు విజయడంకా మోగిం చారు. శనివారం వదిలిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులు గాను జీఎం వంశీక 464, కే విష్ణు ప్రియ 460,బైబీసీ గ్రూప్లో 440 మార్కులకు గాను బి షారోన్ ప్రియ428, ఎస్.కె భూస్వ్యాసిన్ 415, సీఈసీ గ్రూప్ నందు 500 మార్కులకు గాను డి గణేష్ 477, పి నిషిత ఆమన్ 476, అలాగే రెండవ సంవ త్సరం లో ఫలితాల్లో1000 మార్కులకు గాను ఎంపీ సి గ్రూప్ ఎస్.కె అమరన్ 979, బి శ్రీను 978, పి గగన 977,పి జాహ్నవి974, ఎం సాహిత్ 971, బై. బీ.సీ గ్రూప్ నందు 1000మార్కులకు గాని 969,951,949, సి ఈ సి గ్రూపు నందు 1000 మార్కులకు గాను జి నాగేశ్వరి 964, రేవతి 955, మార్కులతో విజయ డంక మోగించారు. అన్ని గ్రూపుల నందు జూనియర్ ఇంటర్ 400 మార్కులు పైగా సాధించినమా విద్యార్థులు 40 మంది, సెకండ్ ఇయర్ లో 900 మార్కులు పైగా సాధించిన మా విద్యార్థులు 60 మంది, రాయలసీమ కాలేజీలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ ఎస్. సుబ్బరామిరెడ్డి, వారి సిబ్బంది కలిసి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కంచరపాలెంలో కాశీ విశాలాక్షి విశ్వనాధుని కళ్యాణోత్సవం.



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12: కంచరపాలెం వైభవంగా లో శ్రీ పెరంటాల్ల మ్మ ఆలయం వద్ద కాశీ విశాలాక్షి-విశ్వనాథ స్వామి కళ్యాణ మహోత్సవంను గ్రామస్థు లు ఘనంగా నిర్వహించారు. శివరాత్రికి జరుపవలసిన కళ్యాణం కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా పడటంచేత, పౌర్ణమి శుభ తిథి సందర్భంగా వైభవో పేతంగా స్వామి -అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం ను ఆలయ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం-రేవతి దంపతులు మరియు గ్రామస్థులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ప్రధాన అర్చకులుగా పాండూరు శంకరయ్య స్వామి ఆధ్వర్యంలో, హెూమం కార్యక్రమం నిర్వాహకులుగా కంచరపాలెం కు చెందిన తాళ్ల బాలాజీ కుమార్ (కిరణ్), గోవర్ధపురం కు చెందిన బొప్పన మోహన్ బాబు లు పురోహిత కార్యక్రమం నిర్వహిం చారు.పూజా కార్యక్రమంలో శ్రీధర్ రూప, షణ్ముఖ-అపర్ణ,పృథ్వి సతీష్ - భాగ్యలక్ష్మి దంపతులు, హెూమం,పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ ఉప సర్పంచ్ మచ్చా సుమతి-తులసి రామ్ దంపతులు,గ్రామ పెద్దలు,గ్రామస్థులు,గ్రామ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపరిచిన విద్యార్థికి .....

# పారితోషకం అందిస్తాం

## : బిజెపి మండల అధ్యక్షులు




వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: 2024 - 25వ విద్యాసంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించిన మండల స్థాయి విద్యార్థినీ విద్యార్థుల్లో ఒకరికి పదివేల రూపాయలు అలాగే చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులలో ఒకరికి పదివేల రూపాయలను ప్రోత్సాహ నగదును అందించనున్నట్లు వెదురుకుప్పం మండల బిజెపి అధ్యక్షుడు బోడి రెడ్డి అశోక్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నగదును భారతీ జనతా పార్టీ మండల కోశాధికారి సవిరెడ్డి మురళి ఆర్థిక సహాయంగా ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నగదును పదవ తరగతి విద్యార్థికి వెదురుకుప్పం మండల విద్యాశాఖ ద్వారా, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థికి చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా అందిస్తామని ఆయన తెలియజేశారు.

# హిందూ ధర్మ రక్షణకు ఇంటికో బిడ్డనివ్వండి



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: శ్రీకాళహస్తి సుఖ బ్రహ్మ ఆశ్రమంలో ఆశ్రమ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సభలో వశిష్టాశ్రమ పిఠాధిపతులు స్వరూపానందగిరి స్వామి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ఫోన్ మాయలో చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని, ఈ మురికి కూపం నుంచి బయట కు రావడానికి ఆశ్రమాల్లో నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. హిందూ ధర్మ రక్షణకు ప్రతి కుటుంబం ఒక బిడ్డను ఇవ్వాలన్నారు. గృహస్థాశ్రమం నుంచి బిడ్డలు రాకపోతే హిందూ ధర్మం పరిరక్షణ మనుగడ ఏరా సాధ్యమన్నారు. ప్రతి కుటుంబం ఒక బిడ్డను ఇంటికి, ఒక బిడ్డను దేశానికి, మరొక బిడ్డను హిందూ ధర్మ పరిరక్షణకు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జనాభా పెరుగుదల ఆవశ్యకతను ప్రభుత్వాలు గుర్తించి బిడ్డల కన్నడం పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసారని గుర్తు చేశారు.



## ఎస్ ఎస్ నూతన మొబైల్ షాప్ ను.....
## ప్రారంభించిన విజయానంద రెడ్డి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12: ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టలో ఎస్ ఎస్ నూతన మొబైల్ షాప్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి ప్రారంభించారు ఎస్ ఎస్ మొబైల్ షాప్ లో మొదటి వస్తువును విజయానంద రెడ్డి కొనుగోలు చేశారు అనంతరం వ్యాపారంలో బాగా అభివృద్ధి చెందాలని ఎస్ఎస్ మొబైల్ అధినేత శివకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ బాబు కొత్తపల్లి సర్పంచ్ డిల్లయ్య కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య కొత్తపల్లి వైసిపి యువ నాయకుడు సాము కోటిరెడ్డి బాబురెడ్డి గండు మని దొరస్వామి గోవిందరెడ్డి సుధా జానకిరామ్, సుధాకర్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.?

## గంటా ఫ్రస్టేషన్‌కు...
## ఫుల్ స్టాప్ ఎప్పుడూ...?


విశాఖపట్టణం : గంటాశ్రీనివాసరావు సీనియర్ రాజకీయ నాయకుడు. ఆయన పార్టీలు మారినా అధికారంలో ఉన్న పార్టీలో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు ఉన్న అంగబలం, అర్థబలం మంత్రిపదవిని తెచ్చిపెట్టాయి. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో చోడవరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి నుంచిపోటీ చేసి గెలుపొందారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని చేపట్టారు. 1999లో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019 లో టీడీపీ నుంచి విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖకు వచ్చి స్థిరపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తర్వాత రాజకీయ నాయకుడిగా మారారు.ప్రతి సారీ నియోజకవర్గాలు మారటం ఆయనకు హాబీ. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయరు. అలా తన రాజకీయాలను నెట్టుకొస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఈసారి మాత్రం చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కలేదు. తనకంటే పార్టీలో జూనియర్ అయిన వంగలపూడి అనితకు హోంమంత్రిగా నియమించడం, అదే జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడికి స్పీకర్ పదవి రావడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కలేదు. అదే సమయంలో గంటా శ్రీనివాసరావు వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కడంతో పాటు జనసేన నుంచి కాపులు, టీడీపీ నుంచి కాపులు ఎక్కువగా ఉండటంతో సామాజికవర్గం కూడా గంటా శ్రీనివాసరావును దెబ్బతీసిందనే చెప్పాలిఅయితే గంటా శ్రీనివాసరావుపై అధినాయకత్వానికి గతంలో ఉన్న సదభిప్రాయం మాత్రం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు కనీసం ఆయన కూర్చున్న చోటు నుంచి లేచి అప్పటి అధికారపక్షాన్ని ఎదిరించలేదన్న విమర్శలున్నాయి. అదే సమయంలో చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా గంటా శ్రీనివాసరావు పట్టీపట్టనట్లు వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే ఈసారి మంత్రివర్గంలో దూరం పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక ఐదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు సాధారణ ఎమ్మెల్యేగానే చూడాల్సి ఉంటుందిఅందుకే ఆయనలో ఫ్రస్టేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ ఉద్యోగులపై దూషణలకు దిగడంతో పాటు తరచూ సహనం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి రాలేదన్న అక్కసు ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక ఐదేళ్ల పాటు కాపు సామాజికవర్గం కోటాలో గంటా శ్రీనివాసరావుకు మాత్రం మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదు. నారాయణ చంద్రబాబు మంత్రి వర్గంలో పూర్తికాలం మంత్రిగా కొనసాగుతారు. అలాగే జనసేన నుంచి ఇద్దరు ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన మంత్రులుంటారు. ఈ నేపథ్యంలో గంటా శ్రీనివాసరావుకు కనుచూపు మేరలో మంత్రి పదవి దొరకడం అసాధ్యమని తెలిసి కొంత ఫ్రస్టేషన్ కు గురవుతున్నట్లు కనిపిస్తుంది.

## కరీంనగర్ కాంగ్రెస్‌లో
## గందరగోళం

కరీంనగర్ : కరీంనగర్ కాంగ్రెస్ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ వర్సెస్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మధ్య కోల్డ్ వార్‌తో క్యాడర్లో గందరగోళం నెలకొందట. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచే ఇద్దరి మధ్య గ్యాప్ ఓపెన్ సీక్రెటే అని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌దే పెత్తనం అన్న టాక్ ఎప్పటినుంచో ఉంది. ఐతే గత అసెంబ్లీ ఎన్నికల్లో పొలిటికల్ ఈక్వేషన్స్‌లో భాగంగా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి గెలుపొందారు.కరీంనగర్లో బీఆర్ఎస్ జెండా ఎగిరింది.. ఐనా కరీంనగర్ కేంద్రంగా మంత్రి పొన్నం పాలిటిక్స్ నడిపిస్తున్నారు.. మరోవైపు సుడా చైర్మన్‌గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్‌లో పట్టు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు.. ఇదే లోకల్‌గా ఆధిపత్యపోరుకు దారితీసిందనే టాక్ వినిపిస్తోంది.. అంతేకాదు నరేందర్‌రెడ్డికి సుడా చైర్మన్ పదవి దక్కకుండా పొన్నం ప్రయత్నించాడని, మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో సుడా చైర్మన్ సీట్లో కూర్చున్నారనేది లోకల్ సర్కిల్స్‌లో వినిపించే చర్చ..కరీంనగర్‌లో మంచి పట్టున్న మంత్రి పొన్నంకు పార్టీ అధిష్టానం నుంచి కూడా సపోర్ట్ ఉంది.. ఐతే 2023లో అధికారంలోకి వచ్చిన తరువాత సుడా చైర్మన్ విషయంలో తన మాట నెగ్గించుకున్నారు మంత్రి శ్రీధర్‌బాబు.. అలా ఆ సీటులోకి వచ్చి కూర్చున్న నరేందర్ రెడ్డి తన పట్టు పెంచుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఇక్కడే మంత్రి పొన్నంతో ఆయనకు ఆధిపత్య పోరు మొదలైందని తెలుస్తోంది.. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సన్న బియ్యం పంపిణి కార్యక్రమం చేపడితే..అదే సమయంలో ముఖ్యమైన ప్రెస్ మీట్ అంటూ కబురు పంపారట సుడా చైర్మన్.. ఇలా ఇద్దరూ ఒకే సమయంలో మీడియా సమావేశాలు నిర్వహించడం, ఒకరి కార్యక్రమాలకు మరొకరు హాజరుకాకపోవడంతో క్యాడర్‌లో అయోమయం మొదలైందనేది లోకల్ న్యూస్..ప్రస్తుతం ఎమ్మెల్యేగా పొన్నం హుస్నాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండడం, మంత్రిగా పర్యటనలు సాగిస్తున్న క్రమంలో.. ఏదైనా సమస్య వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో క్యాడర్‌కు నరేందర్ రెడ్డే దిక్కవుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో సుడా చైర్మన్ ను కాదనే పరిస్థితి అక్కడ లేదట..అలా అని పొన్నం ప్రభాకర్ ను దూరం పెట్టుకోలేమని వారు అంటున్నారట. అయితే క్యాడర్ నే కాదు.అధికార యంత్రంగాన్ని సైతం తన గ్రిప్ లో పెట్టుకోవాలని సుడా చైర్మన్ చూస్తుంటే.. మంత్రి హోదాలో పొన్నం తన మాట చెల్లు బాటయ్యేలా ఆదేశాలిస్తున్నారట. ఇలా ఇద్దరి మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరుతో కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉందట అధికారులు, క్యాడర్ పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు బీఆర్ఎస్, బీజేపీలకు అనుకూలంగా మారుతున్నాయట. మరి రాబోయే రోజుల్లో వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరు ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

### ఇంటర్ ఫలితాలలో... రాష్ట్రస్థాయిలో.....
# దుందుభి మ్రోగించిన వీ.కోట విద్యానికేతన్.

వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: చిత్తూరు జిల్లా :పలమనేరు నియోజకవర్గం వీకోట పట్టణం చౌడేపల్లి రోడ్డులో గల విద్యానికేతన్ కళాశాల,వీకోట లోనే మొదటి స్థానంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించింది.వివరాల్లోనికి వెళితే,గత నెల రాష్ట్రస్థాయిలో 2024 -25 విద్యాసంవ త్సరానికి జరిగినటు వంటి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు నేడు విడుదల అయిన సందర్భం లో ఫలితాలను పరిశీ లించగా తమ కళాశాల అయినటువంటి విద్యా నికేతన్ లో చదివినటువంటి విద్యా ర్థులు నలుగురు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు రావడం పట్ల కళాశాల కరస్పాండెంట్, అధ్యాపక బృందం,తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచినారు. రాష్ట్రస్థాయి లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివ రాలు... బైపిసి లో అయిషా 440 గానూ 434 మార్కులు, రిజ్వానా 426, ఎంపీసీ లో నిహా అలీ ఖాన్ 470 గాను 463 మార్కులు,కిషోర్ కుమార్ 500 గాను 459మార్కులు, సి ఈ సి లో పౌజియా 500 గాను 477, నవ్య శ్రీ 500 గాను 476 మార్కులు సాధించి విద్యానికేతన్ కళాశాలకు, అధ్యాపక బృందానికి, తల్లి తండ్రులకు గుర్తింపు తెచ్చి అందరి దగ్గర మన్ననలు పొందినారు.




### ఇంటర్ ఫలితాలలో...
# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12: వీకోట మండలం,గత మార్చిలో జరిగిన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కె. బాలకృష్ణారెడ్డి తెలిపారు. రెండవ సంవత్సరం ఫలితాలలో జనరల్ విద్యార్థులు 78 మందికి గాను 58 మంది 74.3%తో ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో కే. మమత 922 మార్కులు తో ప్రథమ స్థానం, బైపిసి లో ప్రజిత్ కే రాయి 831 మార్కులు, సీఈసీ లో హేమలత 875 మార్కులు సాధించారు. ఉర్దూ మీడియం లో జూహ ఐమాన్ 866 మార్కులు సాధించారు. అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో 41 మంది గాను 29 మందితో 71 శాతం తో ఉత్తీర్ణత సాధించారు. ఎం పి హెచ్ డబ్ల్యు(ఎఫ్) లో శ్రీ శైలజ 929 మార్కులు, ఎం మోహన్ 462 సాధించారు. మొదటి సంవత్సరంలో జనరల్ మరియు ఒకేషనల్ విభాగంలో 143మందికి 77 మంది విద్యార్థులు 54% ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ఏం మమత 443 మార్కులు బైపిసి లో ఎన్ని వనిత 389 మార్కులు సీఈసీ లో తస్మియా భాను 485 మార్కులుసాధించారు. ఒకేషనల్ విభాగంలో మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందనలు తెలియజేశారు.

### యనమలమంద పంచాయతీలో....
# మంచి మార్కులు తెచ్చుకున్న మరకాలకుప్పం
## సుధాకర్ కుమారుడు ఎం. సంజయ్ కృష్ణ

వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో తిరుపతి నారాయణ కళాశాల లో ఎంపీసీ చదువుతున్న ఎం సంజయ్ కృష్ణ 945 అత్యధిక మార్కులను సాధిం చారు. వివరాలు ఇలా ఉన్నాయి వెదురు కుప్పం మండలం యనమలమంద గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మరకాల కుప్పం సుధాకర్ ద్వితీయ కుమా రుడు అయిన ఎం సంజయ్ కృష్ణ తిరుప తిలోని నారాయణ కళాశాలలో ఇంటర్మీ డియట్ ఎంపీసీ చదువుతున్నారు. శని వారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మరకాలకుప్పం సుధాకర్ కుమారుడు ఎం సంజయ్ కృష్ణ 1000 మార్కులకు గాను 945 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.



# కాకాణి కోసం ప్రత్యేక బృందాలు



నెల్లూరు : వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. అందులో భాగంగానే క్వార్జ్ అక్రమ తవ్వకం, దోపిడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చుట్టూ పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. విచారణకు హాజరుకాకపోవడంతో ఇక లాభంలేదని ఆయనపై లుకౌట్ నోటీసులు జారీచేశారట. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా విమానాశ్రయాల్లోనే అడ్డుకోవచ్చన్నది పోలీసుల ప్లాన్ గా తెలుస్తోంది.క్వార్జ్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణిపై కేసు నమోదు కావడం, విచారణకు రావాలని ఎన్నిసార్లు నోటీసులిచ్చినా ఆయన లెక్కచేయడంలేదట. నోటీసులను తీసుకునేందుకు కాకాణి ఇంట్లో ఉండడంలేదంట. అయితే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడం.. తదితర పరిణామాల నేపథ్యంలో కొద్ది రోజులుగా కాకాణి ఎవ్వరికీ కన్పించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారట.ముఖ్యంగా హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో..కాకాణిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారంట. కాకాణి కోసం దాదాపు 7 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఏపీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో సైతం వేటాడుతున్నట్లు సమాచారం. కాకాణి కన్పిస్తే చాలు వెంటనే అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా ఉన్నారంట.ఇక వైసీపీ హయాంలో మద్యం స్కాం వ్యవహారం మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టే తిరుగుతోందట. దీంతో సిట్ విచారణకు రావాలంటూ కసిరెడ్డికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా..ఆయన కంటి న్యూస్‌గా డుమ్మా కొడుతున్నారంట. బుధవారం విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇచ్చారంట అధికారులు.మరి ఈసారైనా కసిరెడ్డి విచారణకు వెళ్తారా..ఒకవేళ వెళ్లకుంటే సిట్ అధికారులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ మొదలైంది. 3రోజుల క్రితం కసిరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళిన సమయంలో కూడా హైదరాబాద్‌లో ఆయన లేరని అధికారులు గుర్తించారట. దీంతో ఆయన ఇంటికి నోటీసులు అంటించి, ఆయన బంధువులకు కూడా నోటీసులు ఇచ్చారట పోలీసులు. ఇంతకుముందు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా కూడా కసిరెడ్డి మాత్రం విచారణకు హాజరుకా కుండా డుమ్మాలు కొడుతున్నారంట.వైసీపీ హయాంలో వేల కోట్ల లిక్కర్ అవినీతి జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టీడీపీ ఆరోపించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లిక్కర్ స్కాంపై స్కాన్ చేయాల్సిందే అంటూ విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. ఐతే వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన తర్వాత లిక్కర్ స్కాంలో కర్మ, కర్త, క్రియ అంతా కసిరెడ్డి అంటూ ఆరోపించి పెద్ద బాంబే పేల్చారు. దీంతో అధికారులు కసిరెడ్డిపాత్రపై ఫోకస్ పెట్టి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైఉన్నారంట.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన కసిరెడ్డి?వైసీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా వ్యవహరించారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కసిరెడ్డి విదేశాల్లో ఉన్న సమయంలోనే అక్కడ లిక్కర్ బిజినెస్ చేసినట్లు అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఏ లిక్కర్ కంపెనీ నుంచి ఎంత సరుకు కొనాలో..ఏరోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో ఇదంతా కసిరెడ్డే నిర్ణయించేవారని రాజకీయవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐతే నోటీసులకు కూడా కసిరెడ్డి స్పందించకపోవడంతో ఇక ఆయనకు కూడా లుకౌట్ నోటీసులు జారీచేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారట. మరి కసిరెడ్డి పోలీసుల నోటీసులకు స్పందించి వాచారణకు హాజరవుతారా లేక కాకాణిలాగే అజ్ఞాతంలోనే ఉంటారా అన్నది రాబోయే రోజుల్లో తేలిపోనుంది.

## బెజవాడ మెట్రో ముందడుగు



విజయవాడ : విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో కలగా ఉంటున్న మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడుతోంది. భూసేకరణ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టారు. గన్నవరం, పెనమలూరు అధికారులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఆ నగరం పూర్తి అయితే దాని ప్రభావం విజయవాడపై పడనుంది. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా అక్కడ మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్రం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు చేపడుతున్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అధికారు పర్యటించారు. గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ.రంగారావు విజిట్ చేశారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో మెట్రోను నిర్మించనున్నారు. దీనికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టును మొదటి దశలో రెండు కారిడార్‌లతో పూర్తి చేయానున్నారు. మొదటి కారిడార్‌ను 26 కిలోమీటర్లు పూర్తి చేస్తారు. ఇది పీఎన్‌బీఎస్(పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్) నుంచి గన్నవరం వరకు ఉండబోతోంది. రెండోది పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.4 కిలోమీటర్లు. మొత్తం 38.4 కిలోమీటర్ల మెట్రోప్రాజెక్టును 34 స్టేషన్లతో ఏర్పాటు చేయనున్నారు. రెండో దశలో 27.75 కిలోమీటర్లు విస్తరించనున్నారు. మొత్తంంగా రెండు దశలు కలుపుకుంటే 66.15 నిడివితో విజయవాడ మెట్రోను పూర్తి చేయనున్నారు. మొదటి దశలో 11వేల 9 కోట్లు ఖర్చు చేసేందుకు అంచనాలు సిద్ధమయ్యాయి. ఈ దశలో భూసేకరణ 1152 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 91 ఎకరాలు సేకరించాలనే ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపించారు. దీన్ని వేగవంతం చేసేందుకు అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 11.71 ఎకరాలు సేకరించనున్నారు. ఈ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూమలు కూడా ఉన్నాయి. రైల్వే శాఖకు చెందిన భూమి ఎకరాకుపైగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి దాదాపు ఐదు ఎకరాల వరకు ఉంది. మిగతా 75 ఎకరాలకుపైగా భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే విజయవాడ రూపురేఖలు మారిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్రంతో చర్చించి డీపీఆర్‌ను ఒప్పించుకుంది. ఇప్పుడు భూసేకరణకు సంబంధించిన అడ్డంకులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్టును చాలా భిన్నంగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైవే గుండా నిర్మిస్తున్నందున వాహనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. అందుకే దీన్ని డబుల్ లేయర్ మెట్రో నిర్మించనున్నారు. ఫ్లైఓవర్ మీదుగా మెట్రో ట్రాక్ వేస్తారు. రామవరప్పాడు వద్ద ఒక ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై మరో ఫ్లై ఓవర్ ఉంటుంది. దానిపై మెట్రో లైన్ వస్తుంది. భిన్నంగా ఉండే ఈ మెట్రోతోపాటు విశాఖలో నిర్మించనున్న మెట్రో కోసం కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల కోసం 42,362 కోట్లు ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకుంది.

## పాపం...గోరంట్ల
## మీడియా ముందు ముసుగేసి




అనంతపురం : పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడుతూ, పోలీసులపై జులుం ప్రదర్శించి వారి విధులకు ఆటంకం కలిగించిన గోరంట్ల.మాధవ్ తో పాటు ఆయన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేశామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తుండగా తన అనుచరులతో పోలీస్ వాహనాన్ని అనుసరించారు గోరంట్ల మాధవ్. కారు ఆపి మరీ పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీసులు గోరంట్ల మాధవ్, అతని అనుచరుల బారి నుండి నిందితుడిని రక్షించి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొస్తుండగా మరలా గోరంట్ల మాధ వ్అతని అనుచరులు పోలీస్ వాహనాన్నితమ వాహనాలతో వెంబడిస్తూ నిందితుడిని , పోలీసులను భయభ్రాంతులకు గురి చేశారని ఎస్పీ తెలిపారు. పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడటం, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించి భవిష్యత్తులో ఎవరూ కూడా ఇటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని గోరంట్ల.మాధవ్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక బృందాన్ని పోగుచేయడం. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి గురించి అసభ్యకరంగా , వ్యక్తిగత దూషణలకు పాల్పడటం వంటి పలు ఘటనలకు సంబంధించి గోరంట్ల మాధవ్ పై కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే ఒక పోక్సో కేసుతో పాటు 04 ఇతర కేసులు కూడా నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గోరంట్ల మాధవ్ మాజీ సీఐ . ఎంతో మంది నిందితుల్ని, నేరస్తుల్ని అలా మీడియా ముందు నిలబెట్టి ఉంటారు..ఇప్పుడు ఆయనే అలా నిలబడాల్సి వచ్చింది. మీడియా ముందు ఆయనను ప్రవేశ పెట్టేందుకు తీసుకు వచ్చే సమయంలో.. ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము మాజీ పోలీసు అధికారినని..మాజీ ఎంపీనని.. మీడియా ముందు ఎలా నిలబెడతారని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న ఆయనకు ముసుగేసి మీడియా ముందు ప్రవేశ పెట్టి.. ఆ తర్వాత కోర్టుకు తరలించారు. మాజీ ఎంపీగా ఉన్న ఆయన దుందుడుకుగా మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూంటారు. మామూలుగా అయితే ఆయన అరెస్టు అయ్యే వారు కాదు. అరెస్టు చేస్తారని తెలిసి కూడా ఆయన పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడ్ని పోలీసులపై దౌర్జన్యం చేసి మరీ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనను అడ్డుకోవడానికి ఓ పోలీసు అధికారి చెంప చెళ్లుమనిపించారని చెబుతున్నారు. ఇప్పుడు గోరంట్ల మాధవ్ .. జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036